ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.02.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజస్థాన్, జైసల్మేర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశీయంగా తయారైన తేలికపాటి యుద్ధ హెలీక్యాప్టర్ - ప్రచండ్‌లో 25 నిమిషాల పాటు ప్రయాణించారు.

2. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్, సిసోడియా, కవిత పై ఉన్న కేసులను రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది.

3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు - రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటిస్తారు.

4. భారత్-అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందంలో - దేశ వ్యవసాయ, MSME రంగాల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతగా ఇచ్చినట్లు వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ చెప్పారు.

------------------------

**PREZ-LCH SORTIE**

రాజస్థాన్, జైసల్మేర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశీయంగా తయారైన తేలికపాటి యుద్ధ హెలీక్యాప్టర్ - ప్రచండ్‌లో 25 నిమిషాల పాటు ప్రయాణించారు. గ్రూప్ కెప్టెన్ నయన్ శాంతిలాల్ బహువాతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన విమానంలో ప్రయాణించగా, వైమానికి సిబ్బంది అధిపతి, వైమానిక దళాధిపతి - మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్, గ్రూప్ కెప్టెన్ ఎ మహేంద్ర రెండవ విమానంలో ప్రయాణించారు.

అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ... స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈ తేలికపాటి యుద్ధ హైలీక్యాప్టర్ లో ప్రయాణించడం తనకు ఒక గొప్ప అనుభూతినిచ్చిందని, దేశ రక్షణ సామర్థ్యాలపై గర్వపడేలా చేసిందని అన్నారు. ఈ సందర్భంగా ముర్ము - భారత వైమానిక దళాన్ని, జైసల్మేర్ వైమానిక దళ స్టేషన్ బృందాన్ని అభినందించారు.

**NSD**

-------------------------

**KEJRIWAL- ACQUITTED**

ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్, సిసోడియా, కవితలకు రౌస్ అవెన్యూ కోర్టు భారీ ఊరటనిచ్చింది. సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ వారిపై ఉన్న కేసులను కొట్టివేసింది. దర్యాప్తులో లోపాలున్నాయని కోర్టు పేర్కొంది. ఈ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను నిర్దోషిగా పేర్కొనడంపై - బిజెపి అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది మాట్లాడుతూ, దిగువ కోర్టు కేజ్రీవాల్ - ఇతర నిందితులను ఆధారాలు లేకపోవడంతో నిర్దోషులుగా ప్రకటించిందని అన్నారు.

**BYTE-SUDHANSHU TRIVEDI**

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ ఆరోపణలపై నిర్దోషులుగా తీర్పు వెలువడిన తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ, కోర్టు అన్ని అభియోగాలను కొట్టివేసి, నిందితులందరినీ విడుదల చేసిందని అన్నారు. తాను నిజాయితీపరుడనని, సత్యమే గెలిచిందని కేజ్రీవాల్ అన్నారు.

**BYTE-ARVIND KEJRIWAL**

**NSD**

-------------------------

**CANADA PM INDIA VISIT:**

కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఈరోజు నుంచి మార్చి 2వ తేదీ వరకు మన దేశంలో అధికార పర్యటన జరుపుతారు. భారతదేశంలో మార్క్ కార్నీ జరుపుతున్న తొలి అధికారిక పర్యటన. కాగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేస్తూ, ప్రధానమంత్రి కార్నీ ఈరోజు

ముంబైకు చేరుకుంటారని, వచ్చే రెండు రోజుల పాటు ఆయన పేర్వేరు వాణిజ్య సమాపేశాల్లో పాల్గొని, భారతీయ - కెనడియన్ సీఈఓలు, పరిశ్రమ ఆర్థిక నిపుణులు, ఆవిష్కర్తలు, విద్యాపేత్తలు అలాగే భారతదేశంలో ఉన్న కెనడియన్ పెన్షన్ నిధుల ప్రతినిధులతో సమాపేశమవుతారని తెలియచేసింది. మార్చి 1న ఆయన న్యూఢిల్లీకి చేరుకుంటారు. తదుపరి రోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కెనడా ప్రధానమంత్రి హైదరాబాద్ హౌస్‌లో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ఇరు నాయకులు ఇండియా-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యంలోని వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు.

**NSD**

**-------------------------**

**PM-WEBINAR:**

దేశంలో ప్రగతి పేగంగా సాధించాలంటే కేవలం విధానాల రూపకల్పన మాత్రమే కాక, సమర్థవంతమైన అమలు పై కూడా దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. దేశం సంస్కరణల ఎక్స్ ప్రెస్‌పై దూసుకుపోతోందని, ప్రభుత్వం ప్రక్రియలను సరళీకరించడం, వాణిజ్యంలో పెసులుబాటు పెంచడం, సాంకేతిక ఆధారిత పరిపాలనను విస్తరించడం ద్వారా పురోగమిస్తున్నదని తెలిపారు. ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా "వికసిత భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు ఆర్థిక వ్యవస్థ" అనే అంశంపై నిర్వహించిన పోస్ట్ బడ్జెట్ పెబినార్‌లో ప్రసంగిస్తూ, సంస్కరణలను ప్రకటనల ఆధారంగా కాకుండా క్షేత్ర స్థాయిలో వాటి ప్రభావం ఆధారంగా అంచనా పేయాలని మోదీ అన్నారు.

**NSD**

------------------------

**PM-VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటిస్తారు. రాజస్థాన్ లో మోదీ అజ్మీర్‌లో 16 పేల కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు

ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి 14 ఏళ్ల బాలికలకు దేశవ్యాప్తంగా HPV టీకా డ్రైవ్‌ను కూడా మోదీ ప్రారంభిస్తారు. అలాగే రాజస్థాన్‌లోని ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో కొత్తగా నియమితులైన 21 వేల 8 వందల మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేస్తారు.

అనంతరం ప్రధానమంత్రి గుజరాత్‌ను సందర్శించి, సనంద్‌లోని మైక్రోన్ సెమీకండక్టర్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ అండ్ ప్యాకేజింగ్ ATMP సౌకర్యాన్ని ప్రారంభిస్తారు. అనంతరం జరిగే సభలో మోదీ ప్రసంగిస్తారు.

**NSD**

-------------------------

**MANDAVIYA-CONFERENCE**

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ అధ్యక్షతన న్యూఢిల్లీలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక నియమావళి, ఇతర అంశాలపై 5వ ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... కేంద్రం, రాష్ట్రాలు సమాన భాగస్వాములని, కార్మిక సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో కలిసి పనిచేయాలని చెప్పారు.

గత సంవత్సరం నవంబర్ 21న అమలులోకి వచ్చిన కొత్త కార్మిక నియమావళిని కార్మికులు, పరిశ్రమలు రెండూ స్వాగతించాయని మంత్రి అన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ, సామాజిక భద్రతా సంఘం వంటి కీలక సంస్థల నుండి దేశ సంస్కరణలకు గుర్తింపు లభించిందని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో కార్మిక నియమాలు, నిబంధనలపై చర్చిస్తారు.

**NSD**

-------------------------

**GOYAL-CONCLAVES**

భారత్-అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందంలో దేశ వ్యవసాయ, MSME రంగాల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతగా ఇచ్చినట్లు వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. రైతులు, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, మత్స్యకారులు, MSME, చేనేత

రంగాలతో సహా శ్రమశక్తితో కూడిన రంగాలకు సంబంధించిన అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు.

**BYTE-PIYUSH GOYAL**

**NSD**

-------------------------

**PAKISTAN-AFGHAN WAR:**

పాకిస్థాన్ తో తమ సరిహద్దు దాడిలో పలువురు పాకిస్తాన్ సైనికులను హతమార్చి, పట్టుకున్నట్లు తాలిబాన్ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పాకిస్తాన్ అఫ్గానిస్తాన్‌పై బహిరంగ యుద్ధాన్ని ప్రకటించింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్, పాకిస్తాన్ సహనం పరిమితికి చేరుకుందని, ఇప్పుడు పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ మధ్య బహిరంగ యుద్ధమని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య తాజా ఘర్షణల అనంతరం పాకిస్తాన్ కాబూల్, కందహార్ పక్తియా వంటి అఫ్గాన్ నగరాలపై వైమానిక దాడులు జరిపింది.

**NSD**

-------------------------

**JAISHANKAR COUNCIL**

ఉగ్రవాదం మానవ హక్కులపై అత్యంత ఘోరమైన ఉల్లంఘనలలో ఒకటని, ముఖ్యంగా నిరపరాధుల ప్రాణాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు దానికి ఎలాంటి న్యాయసమ్మత కారణం ఉండదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. జెనీవాలోని మానవ హక్కుల మండలిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఘర్షణలు, అనిశ్చితితో నిండిన ప్రపంచంలో భారత్ ఉమ్మడి ప్రయోజనాల వేదికలను కనుగొని వాటిని విస్తరించేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. యునైటెడ్ నేషన్స్, మానవ హక్కుల మండలి తమ మానవ హక్కుల కట్టుబాట్లను పూర్తిగా నెరవేర్చాలంటే ఉగ్రవాద చర్యలపై జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరించాలని మంత్రి పేర్కొన్నారు. భారత్ అక్టోబర్‌లో మానవ హక్కుల మండలికి ఏడవసారి ఎన్నికైంది. జనరల్

అసెంబ్లీ లో జరిగిన ఎన్నికలూ 188 ఓట్లలో 177 ఓట్లు సాధించి భారత్ ఘన విజయాన్ని నమోదు చేసుకుంది.

**NSD**

------------------------

**BS** **EP-I**
**27.02.2026**
**PREZ-LCH SORTIE**

President Droupadi Murmu undertook a sortie in the indigenous Light Combat Helicopter PRACHAND at Air Force Station Jaisalmer, Rajasthan today. The mission was conducted as a two-aircraft LCH formation. President Droupadi Murmu flew in the lead aircraft with Group Captain Nayan Shantilal Bahua, while Chief of Air Staff, Air Chief Marshal Amarpreet Singh and Group Captain A Mahendra flew as number two in the second aircraft. During the 25-minute mission, they flew over Gadisar Lake and Jaisalmer Fort and attacked a tank target.

Later in a brief note in the visitor’s book, the President said that the sortie in country's indigenously developed Light Combat Helicopter Prachand was an enriching experience for her. She said, this sortie has filled her with a renewed sense of pride in the nation's defence capabilities. President Murmu also congratulated the Indian Air Force and the entire team of Air Force Station Jaisalmer for successfully organising this sortie. In the evening, the President will witness the Indian Air Force's Exercise Vayu Shakti at Jaisalmer.

**<><>AMAN/PH/PALLAVI/1533**

**BS** **EP-I** **27-02-2026**
**MANDAVIYA-CONFERENCE**

Labour and Employment Minister Dr. Mansukh Mandaviya today chaired the 5th Regional Conference on Labour Codes and other aspects at the Employees’ Provident Fund Organisation (EPFO) with States and Union Territories in New Delhi. Speaking on the occasion, the Minister emphasized that Centre and States are equal partners and must work together in advancing labour reforms.

The Minister said that new labor codes, brought into effect on 21st November last year, were welcomed by both workers and industries. He said that country's reform efforts have received recognition from key international organizations such as the International Labour Organisation and International Social Security Association. Dr. Mandaviya also highlighted the potential of the North-Eastern States in driving industrial growth, expanding manufacturing and encouraging employment generation, in line with the government's vision of Act East policy. The two-day conference is providing a platform for deliberating on rules and regulations, identifying gaps and areas of divergence, expediting statutory notifications, and discussing the establishment of Boards, Funds, and other institutional mechanisms envisaged under the Codes.

**<><><>**

**PRIYA/1654 HRS**

**BS EP-I 27-02-2026**

**PM-VISIT**

Prime Minister Narendra Modi will visit Rajasthan and Gujarat tomorrow. During his visit to Rajasthan, Mr Modi will launch, inaugurate and lay the foundation stone of multiple development projects worth over 16 thousand crore rupees in Ajmer and will also address a public gathering. Mr Modi will also launch a nationwide HPV vaccination drive for girls aged 14 to prevent cervical cancer. Besides, he will distribute over 21 thousand 8 hundred appointment letters to newly recruited youth in Government departments and organizations in Rajasthan.

Later in the afternoon, the Prime Minister will visit Gujarat and inaugurate the Semiconductor Assembly, Test and Packaging (ATMP) facility of Micron Semiconductor Technology India Private Limited in Sanand. With a total outlay of more than 22 thousand 500 hundred crore rupees, The Sanand ATMP facility will convert advanced Dynamic Random Access Memory and NAND semiconductor wafers from Micron's global manufacturing network into finished memory and storage products,

catering to customers across global markets. Mr Modi will also address the gathering on the occasion.

**<><><>**

**ANUPAM/PRIYA/1623 HRS**

**BS EP-I 27.02.2026**

**KEJRIWAL- ACQUITTED**

On the acquittal of Arvind Kejriwal in the alleged Delhi excise policy, BJP Spokesperson Sudhanshu Trivedi said that the lower court acquitted Mr Kejriwal and other accused due to lack of evidence. Calling it a technical matter, he alleged that hundreds of mobile phones and SIM cards had been destroyed in connection with the scam.

**BYTE-SUDHANSHU TRIVEDI**

After getting acquitted in the alleged Delhi excise policy scam, Aam Aadmi Party National Convenor and former Delhi Chief Minister Arvind Kejriwal today said that the court has dismissed all charges and discharged all the accused. Mr Kejriwal said that he is honest and the truth prevailed.

**BYTE-ARVIND KEJRIWAL**

**ANKIT/SAKLEN/1615 HRS**

**BS EP-I 27.02.2026**

**GOYAL-CONCLAVES**

Commerce and Industry Minister Piyush Goyal has said that interests of country's agricultural and MSME's sector have been kept paramount in the Indo-US interim trade deal. He said, all sensitive issues related to farmers, dairy, poultry, fishermen, MSME, handloom, and all labor-intensive sectors have been kept in mind. Addressing an event in New Delhi today, Mr Goyal said that the deal will safeguard the interests of the sensitive sectors of the country.

**BYTE-PIYUSH GOYAL**

In another event, Mr Goyal criticized the Congress workers for their unruly behavior and protest during the India AI Impact Summit. He said, everyone is ashamed of the behavior of Congress at the Summit recently concluded in Delhi. He alleged that the Congress is jealous with the success and progress of the country.

**BYTE-PIYUSH GOYAL**

**SAKLEN/1625**

**PM-WEBINAR**

Prime Minister Narendra Modi has said that the country is riding on the Reform Express with Government simplifying processes, improved Ease of Doing Business and expanding Technology-Led Governance. He emphasized that the focus must not be limited to policy intent only but also on delivery excellence to maintian this momentum. Addressing a Post Budget Webinar on "Technology, Reforms and Finance for Viksit Bharat" today through video conferencing, Mr Modi said, reforms should be evaluated not by announcements but by their impact on the ground. He emphasized to increase transparency, speed and accountability through the extensive use of AI, blockchain and data analytics. The Prime Minister said, over the past decade, Government has placed a big focus on infrastructure. He said, Government made this decision thoughtfully, that India's development will happen only by preparing solid assets like Highways, Railways, Ports, Digital Network, Power Systems. The Prime Minister said, these will generate productivity for many decades to come. He said, this is precisely why Public Capital Expenditure is being continuously increased. He highlighted that 11 years ago only two lakh crore rupees were allocated in the budget but in the latest union budget it has crossed 12 lakh crore rupees

**JAISHANKAR COUNCIL:** External Affairs Minister S. Jaishankar said that terrorism is among the most egregious violations of human rights, and there can be no justification, especially when innocent lives are targeted. Speaking through a video link to the Human Rights Council in Geneva on Wednesday he said, in a world marred by conflict, polarisation and uncertainty, India seeks to find and expand common ground. The Minister said for the UN and Human Rights Council to fully realise their commitment

to human rights, they must advocate zero-tolerance for terrorist acts. India was elected for the seventh time to the Human Rights Council in October with a pledge to be a bridge-builder. It received an overwhelming mandate with 177 of the 188 votes cast at the General Assembly. Mr Jaishankar said said India's mandate reflects the trust and expectations of the international community, especially of partners in the Global South. He said India approaches this Council with the conviction that human rights are best advanced through dialogue, capacity-building and genuine partnerships.

**PAKISTAN-AFGHAN WAR:** Pakistan has declared an open war against Afghanistan after the Taliban administration said that its forces killed and captured several Pakistani soldiers during a cross-border offensive. In a social media post, Pakistan's Defence Minister Khawaja Asif said Pakistan's patience has reached its limit and Now it is open war between Pakistan and Afghanistan. Pakistan carried out airstrikes targeting Afghan cities, including Kabul, Kandahar and Paktia, after a fresh round of clashes between the two sides. Afghan Taliban spokesperson Zabihullah Mujahid confirmed the Pakistani strikes but said there were no casualties. Pakistan’s Interior Minister Mohsin Naqvi described the military action as a befitting response, saying Pakistan’s armed forces acted after Afghan forces allegedly attacked Pakistani border troops.